Regd. No. HNL 18

8 పేజీలు 75 పైసలు.

3-6 1983 శుక్రవారం

మ్యారేజి స్పెషల్ డిజైన్స్‌కు
VIMAL
విమల్ షోరూమ్
…వుపేట - నెల్లూరు-1.
ఫోన్: 64..
రేమండ్ సూటింగ్స్, షర్టింగ్స్‌కు
ప్రఖ్యాతిగాంచిన షో రూము

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపుటి 54 | సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 22

రాజేశ్వరి ప్లేక్స్
హార్డ్‌వేర్ ఇనుపవ్యాపారము
… మెంటు
పాతపోస్టాఫీసురోడ్ - లీలామహల్ ప్రక్కన
నెల్లూరు - 524 003
ఫోన్: Off 3732 Res 42.4
Off … 0 Res .967
మావద్ద కార్పెట్స్, ఏంగిల్స్,
రౌండ్స్, సిమెంటు హార్డ్‌వేర్‌గా
చవకైన ధరలకు లభించును.
వెంటనే సంప్రదించండి.

# 'రహస్య' సమావేశం తుస్సుమన్నది!

ముందుగా అనుకున్నట్లుగానే విజయవాడలో జరిగిన ప్రతిపక్షనాయకుల రహస్యసమావేశం నిర్దిష్టప్రయోజనం సాధించడంలో విఫలమైంది. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నామమాత్రంగానే మిగిలివున్న కొన్ని ప్రతిపక్షపార్టీల నాయకులు పాల్గొన్న ఈ సమావేశంవల్ల నిర్మాణాత్మకమైన ఫలితాలేమిరాలేదు. కనీసం కొండను త్రవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయింది. చివరకు సాధించేందుకు ఏమీ కనపడకపోగా మామూలు పద్ధతిలోనే ఇందిరాకాంగ్రెస్‌పార్టీని, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని, సమావేశంలో దుమ్మెత్తిపోసి ప్రతిపక్షనాయకులు అక్కసు తీర్చుకున్నారు.

**★ ★ హైదరాబాదులేఖ ★ ★**

తెలుగుదేశంపార్టీ వార్షికోత్సవం జరిపేందుకు ఉద్దేశించిన 'మహానాడు' సభలకంటే అదే సందర్భంలో ఏర్పాటుచేసిన ప్రతిపక్షనాయకుల రహస్యసమావేశానికి జాతీయస్థాయిలో విశేషప్రచారం లభించింది. చిన్నగాక మొన్న ఇందిరాకాంగ్రెస్ కంచుకోటను బద్దలుకొట్టిన శ్రీ ఎన్. టి. రామారావు ఈ సమావేశం ఏర్పాటు చేయడంతోపాటు, కాంగ్రెస్ (ఐ) కి ప్రత్యామ్నాయం అన్వేషించడం సమావేశం లక్ష్యమని ప్రచారంచేయడంతో ప్రజలలో విపరీతమైన ఆసక్తిచెలరేగింది. అయితే ఈ సమావేశంవల్ల ఒరిగేదేమీ లేదని కొందరు ప్రతిపక్షనాయకులు ముందే గుర్తించగా, వాస్తవిక దృక్పథం లోపించి కాంగ్రెస్ (ఐ)ని ఏదో ఒక రకంగా దింపివేయాలని దింపుడుకళ్ళెం ఆశతో ఎదురుచూస్తున్న ప్రతిపక్షనాయకులు మాత్రం విజయవాడ సమావేశం గురించి గొప్పగాప్రచారంచేసి సమావేశానికి హాజరయ్యారు.

దక్షిణాదిన తొలికాంగ్రెసేతర పార్టీగా చాలాకాలంనుంచి అధికారంలో కొనసాగుతున్న అన్నా డి. ఎం. కె. పార్టీకి కాంగ్రెస్‌తో పోరాడడంలోనూ, ఆ పార్టీకి ప్రత్యామ్నాయంగా ప్రతిపక్షాలను ఒకకొలిక్కి తీసుకొచ్చే ప్రయత్నాలలోనూ తల బొప్పికట్టింది. అందుకే ఎం. జి. ఆర్. సమావేశానికి ముందు కాంగ్రెస్ (ఐ) కి ప్రత్యామ్నాయశక్తిగా ప్రతిపక్షాలన్నీ కలిసివస్తాయని తానుఅనుకోడంలేదని, విజయవాడ సమావేశానికి తాను కేవలం పరిశీలకుడిగా హాజరవుతున్నానని ప్రకటించారు. కాశ్మీర్ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాకూడా ఇదే ప్రకటనచేశారు. ప్రాంతీయపార్టీలు దేశసమైక్యతకే భంగకరమని ప్రకటించిన లోక్‌దళ్ నాయకుడు శ్రీ చరణ్‌సింగ్ తనవాదానికి కట్టుబడి, ప్రాంతీయపార్టీ నాయకత్వంతో ఏర్పాటైన సమావేశానికి రాకుండా తనపార్టీ ప్రధాన కార్యదర్శిని పంపాడు. మార్క్సిస్టులు కూడా మొక్కుబడిగా తమప్రతినిధిని పంపాయి. బి. జె. పి. తరఫున ఆ పార్టీ ప్రధానకార్యదర్శి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకుముందు తెలుగుదేశం పార్టీతో పొత్తుకు ప్రయత్నించి, అది కుదరక ఆ పార్టీని విమర్శించిన శ్రీ జగ్జీవన్‌రాం, వామపక్షమేధావిగా పేరుతెచ్చుకున్న శ్రీ బహుగుణ పాల్గొనడంతో సమావేశానికి ప్రాధాన్యత లభించిందనే చెప్పవచ్చు. అయితే సమావేశం నిర్వాహకులతోపాటు సమావేశంలో పాల్గొన్నవారెవరికీ ప్రత్యామ్నాయ శక్తి ఏర్పాటుచేయాలనే చిత్త

—కొరవ 6 వ పేజీలో

**ప్రచారంలో ఆర్భాటమేకాని సాధించింది శూన్యం!**

★

**ప్రత్యామ్నాయం ఏర్పాటుచేసే చిత్తశుద్ధి త్యాగబుద్ధి ఈ నాయకులకు లేవని అప్పుడే రుజువైంది! మరి ఇక ప్రజా [illegible]తేదా?**



మా
బెజవాడ పాపన్న
విజయవాడ మహానాడులో
తెలుగు దేశం
ఉపాధ్యక్షునిగ ఏకగ్రీవంగా ఎన్నికైన శుభసందర్భంలో
వారికి
హార్దిక శుభాకాంక్షలు
వారి సహసారథ్యంలో
తెలుగుదేశం కలకాలం పచ్చపచ్చగా
వుండాలని కోరే



తెలుగుదేశం ఉపాధ్యక్షులు

రాధయ్య
(పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి)

### 115 డిగ్రీలు నెల్లూరు ఇకనీపనీ ఎం గదు!

# మండుటెండలు చంద్ర నిప్పులు చెరగుతున్నాయి!

రోహిణికార్తెలో రోళ్ళుపగుల్తాయన్న సామెత ఈ సంవత్సరం బాగా అనుభవానికొస్తూంది. మరీ మూడు నాలుగు రోజులుగా ఆ! ఎండకాదు; చంద్రనిప్పులు చెరుగుతున్నట్లే ఉం. ఉదయం 8 గంటలకే మార్తాండుడు సురసురలాడడం మొదలుపెట్టున్నారు; సాయంకాలం ఆరు దాటినా ఆరాటం తగ్గడంలేదు. ఇటీవల రెండుమూడేళ్ళగా మే నెల మండిపడుతూనే ఉం కానీ మరీ యింత మిడిమేళపు ఎండలు ఎప్పుడూలేవు.

30,31 తేదులలోఅయితే అదినిప్పుల గుండమే! 30 తేది- సోమవారంనాడు 111 డిగ్రీలట.(43 8సి) కాని ఎండచూస్తే మాత్రం ఏ 116 డిగ్రీలో వుంటుందని పించింది. బయటికి అడుగుపెట్టలేకపోయాము బయటికేమిటి; ఇళ్ళలోకూడా నిలవలేకపోయాము మధ్యాహ్నమయ్యే సరికి ఇళ్ళు ఒళ్ళు సలసల కాగిపోయాయి ఏ వస్తువుపట్టుకున్నా నిప్పులలోంచి తీసినట్టుండింది నేలా వింగీ నిప్పులు కక్కుతున్నాయా అన్నట్టుండింది దారోజు సాయంకాలమైనా వేడి తగ్గలేదు, వీధులలో జనసంచారమేలేదు.

31 తేది కాస్త మబ్బు మసకగా వుండడంవల్లఎంతతీవ్రతతెలియలేదుగానీ, ఆరోజు ఉష్ణోగ్రత 115 (45 7సె)డిగ్రీలకుపెరిగిందట. రోజంతా వేడిగాలికూడా వీచలేదు. రాత్రి విజయవాడలో పెనుగాలి అట; దానిప్రభావమేమో నెల్లూరులో కూడా కాస్త మబ్బుపట్టింది. 1 తేది ఉదయం వాతావరణం చల్లబడింది కాని మధ్యాహ్నానికి యథాప్రకారం కాగడం మొదలయింది.

ఇటీవలి ఉష్ణోగ్రత వివరాలు చూడండి—

| | | |
|---|---|---|
| 26 తేది | — | 104 డిగ్రీలు |
| 27 ,, | — | 100 ,, |
| 28 | — | 107 ,, |
| 29 ,, | — | 106 ,, |
| 30 ,, | — | 111 ,, |
| 31 ,, | — | 115 ,, |
| 1 ,, | — | 107 ,, |

జిల్లాలో ఎక్కడచూసినా [illegible] తీతంగా వున్నాయి. [illegible] పిటికొలత దాసురాను. తీవ్రమవుతూంది. చావులు [illegible] పోయాయి; పిల్లర్‌పాయింట్లు బాగా తగ్గిపోయాయి. ఇంకో వారం పదిరోజులు వాతావరణం ఇట్లాగే కొనసాగితే పరిస్థితి విషమిస్తుంది. డెల్టాలో యిప్పుడు ఎదగాళుక్రింద దాదాపు 46 వేల ఎకరాలు సాగుకావాలి మరొక పదిపదిహేను రోజుల్లో వాన యిరాకపోతే, ఫిల్టర్ పాయింట్లు పూర్తిగా ఎండిపోయి, ఎదగాళుకు తిలోదకాలివ్వుకోవల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు.

మెట్టప్రాంతాలలో సజ్జ, రాగి వరైరాయి సాగుకావాలి. వాతావరణం యింత ప్రతికూలంగా వుంటే ఏపంటయినా ఎట్లా సాగవుతుంది? మొత్తంమీద పరిస్థితి భయంకరంగా ఉంది. ఇప్పుడు వానలు దినుకులు రాలకపోతే, ఇక ఈ సంవత్సరం రాతు కరువేనసుకోవచ్చు.

### ఆముదాలపాడు గోడు

ఇందుకూరుపేట తాలూకాలో ఒక వింతగ్రామముంది. అదిఆముదాలపాడు. చిత్రమేమిటంటే, ఆ గ్రామంలో ఒక్క ఓటరూ లేరట. అంటే అది నిర్మానుష్యమైందని కాదు. ఆ ఊరి జనాభా 1000 లట; ఓటర్లు 500మంది ఉన్నారట. కానీ ఇటీవలి పంచాయతీ ఎన్నికలలో ఆ ఊరికి ఓటర్లలిస్టేలేదు పొమ్మన్నారట

అసలా ఊరు ఏ పంచాయితీలోనూ చేరలేదట; దానికి కనీసం ఒకపంచాయితీ పక్కాడ కూడా లేదట ఊళ్లో అందరూ పేదలు, బలహీనవర్గాలకు చెందినవారు ఊరికి దారి లేదట; మంచినీరు లేవట విద్యుత్‌కాఫీయులకుమాత్రం ఎందువల్లనో ఈ గ్రామంమీద దయగల్గి, ఇళ్ళకు కరెంటు యిచ్చారట, కానీ వీధిదీపాలు మాత్రం లేవు.

సర్విడీ బియ్యంగానీ, పామోలిన్ నూనెగానీ, చక్కెరగానీ ఈఊరిగుమ్మలోకి కూడా రావట. నీటిపారుదల సౌకర్యం లేదట. కాల్వకోసం పాతికేళ్ళుగా పోరాడగా, ఆరుసంవత్సరాలక్రితం మంజూరు అయింది. ఐతే సదరు మంజూరు కాగితాల మీదినుంచి కదలి భూమిమీదికి రాలేదింతవరకూ.

సర్వేపల్లి నియోజకవర్గంలోనిది

—కొలవ 6 వ పేజీలో



వాకాడు కాంగ్రెస్ వాదుల సమావేశంలో జనార్ధనరెడ్డి

## పార్టీ సమావేశమంటే ఇట్లా వుండాలి!

29 తేది వాకాడులో జరిగిన జిల్లాలోని కాంగ్రెస్‌వాదుల సమావేశం చూచినపుడు పార్టీ సమావేశమంటే ఇట్లావుండాలి అనే సంతోషము సంతృప్తి కల్గింది అపూట వాతావరణం చల్లగావుండడం కాంగ్రెస్‌కు మంచిరోజులున్నాయనడానికి సూచనన్నారు శ్రీ జనార్ధనరెడ్డి: కాని జిల్లావ్యాప్తంగా అన్నిసమితులనుండి కాంగ్రెస్‌వాదులు రావడం వుదయం నుండి సాయంత్రం వరకు ఒక్కరూ పోకుండా శ్రద్ధాసక్తులతో పాల్గొనడం కాంగ్రెస్‌భవిష్యత్తుకు శుభచిహ్నమని మా అభిప్రాయం.

వాకాడు కాంగ్రెస్ అనేకవిధాల విశిష్టంగా వుండింది చిన్నస్థాయిలో ఒక ఏ. ఐ. సి. సి కి చేసే అన్ని

—కొలవ 6వ పేజీలో


## B. Ed.

Entrance (S V U) coaching classes from 9 6-83 Contact immediately

### V T COLLEGE

(శ్రీ వాణి ట్యుటోరియల్ కాలేజి)

20 69, Balaji Nagar, Nellore 524 002

(Principal: D V R U. M A, M SC,)

## 20% అధికదిగుబడి నిచ్చే

# కొత్త వేరుసెనగ

## J. L. 24

ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు ఈ J L 24 వేరుసెనగ విత్తనోత్పత్తి కార్యక్రమమును చేపట్టారు అనగా కార్పొరేషన్ వారు రైతులకు విత్తనం సరఫరాచేసి పండినకాయలను క్వింటాలుకు రూ 500లపొవ్వున వారే కొనుగోలు చేయుదురు

ఆసక్తిగలరైతులు ఈక్రింది ఆఫీసులలో సంప్రదించవచ్చును

ఆ. వై. వెంకటేశ్వరరావు

—సీనియర్ సీడ్ ఆఫీసరు,

The A. P S S D. C. PANAGAL P O
Sri Kalahasti Phone: 376

The A. P. S. S. D. C.
Vijayalitha Shoping Complex
Sudedarpet Road. Nellore Phone: PP 4246

The A P. S. S D C,
10-8-327. Tilak Road,
(opp. to Mahaveer Talkies)
TIRUPATHI Phone: 3374

శ్రీ గణేష్

# పెన్‌పాయింట్

జిల్లాకోర్టు ఎదురుగా — నెల్లూరు 524 003

అన్ని రకముల పెన్స్, నోటుపుస్తకములు మొదలుగాగల స్టేషనరీ సరసమైన ధరలకు లభించును.

—బి. శివప్రసాద్

1-6-1983 తేది బుధవారం ప్రారంభించబడిన శుభ సందర్భంలో ఇదే మా శుభాకాంక్షలు

శ్రీ గణేష్ జెరాక్స్, నెల్లూరు.



# ప్రశ్నలు–జవాబులు

ఎం. రవీంద్రరెడ్డి — వినుకొండ
చిరంజీవి తొలి చిత్రం, తొలి హీరోయిన్?
—మనవూరి పాండవులు చిత్రంలో గీత.

ప్రశ్నలు
ఈ క్రింది చిరునామాకు పంపండి
Kolanu BramhanandaRao
20 Doraiswami Gramani Street,
Madras-600 026

కె. విజయకుమార్ — నెల్లూరు
మన సినిమాలలో హీరోయిన్లు చాలా నేటివారైనా, డ్యూయట్ పాడేటప్పుడు మాత్రం ఖరీదైన చీరలు వస్తాయి. ఇది ఎట్లా సాధ్యం.
—వాళ్ళ సినిమాల్లో హీరోయిన్స్ కాబట్టి వారికే సాధ్యం?
ii) తల్లి తండ్రి లేకుండానే హీరో గొప్పవాడౌతాడు ఎట్లా?
—గొంగట్లో అన్నంతింటూ వెంట్రుకలు లెక్కపెడితే ప్రయోజనంలేదు.

వి. జగన్మోహన్ — నెల్లూరు
హీరో కృష్ణ, కృష్ణంరాజు, శోభన్‌బాబులలో చిత్రసీమలో తొలిసారిగా ప్రవేశించిందెవరు? వయసులో ఎవరు పెద్ద? ఎక్కువ పారితోషికం తీసుకొంటున్న దెవరు?
—అన్నింటిలోనూ శోభన్‌బాబే.
ii) బాలసుబ్రహ్మణ్యానికి ఇంతదాకా ఏ బిరుదు, సత్కారం జరగలేదేమి?
—ఓ శుభముహూర్తాన అది రావటం ఏమంత కష్టంకాదు.
iii) కృష్ణను, విశ్వవిఖ్యాత నట సాహస చక్రవర్తి అనే బిరుదుతో సత్కరించాలనుకొంటున్నాము. వారు ఒప్పుకొంటారా?
—ఇచ్చేది మీరు పుచ్చుకునేది ఆయన: మధ్యలో నేనెందుకు?

పి. హనుమంతయ్య — హిందూపూర్
ఉత్తమ నటుడు, సూపర్ స్టార్స్ ఎవరుగొప్ప?
—సూపర్‌స్టార్ అనేది ప్రేక్షకులు ఎన్నుకునేది. ఉత్తమ నటుణ్ణి ఎన్నిక చేసేది విజ్ఞులు.

షకీలా హెచ్ — కనిగిరి
సావిత్రి, మీనాకుమారి జీవితాలలోని సామీప్యంచూస్తే ఆశ్చర్యం కల్గుతుంది. మధుపానికల్లో, నటనలోనేకాక, జీవిత పతనంలో, ఆస్తిపాస్తుల విషయంలో మోసపోవటంలోనూ ఇద్దరికీ ఎన్నో పోలికలున్నాయి. వారిద్దరి జీవితాలు విషాదాంతం కావడానికి వారి మంచితనమే కారణమా?
—కేవలం మంచితనమేకాదు. జీవితాన్ని క్రమబద్ధంలో పెట్టుకోలేనివారి బలహీనత.

డి. [illegible] — నెల్లూరు
ఒకప్పుడు ప్రతిష్ఠాత్మకంగా ఉన్న జయప్రద యిప్పుడు తృతీయ స్థానానికి రావడానికి కారణమేమిటి?
—జయసుధలోని టాలెంట్ గాని, శ్రీదేవిలోని గ్లామర్‌గాని జయప్రదలో లేదు. అదీగాక పటీ [illegible] ప్రవర్తన వైఖరిగా కొంత ఆధారపడి ఉంటుంది.

—కొంత 8 వ పేజీలో

# ముఖ్యమంత్రి వచ్చాడు పోయాడు!

ముఖ్యమంత్రిగా ఎన్. టి. రామారావు తొలిసారిగా మే నెల 26 తేదీన మద్రాసు వచ్చారు. ఆ సాయంకాలం సౌత్ ఇండియన్ ఫిలింఛాంబరువారు రామారావును ఘనంగా సన్మానించారు. ఛాంబరు అధ్యక్షుడు ఎల్. వి. ప్రసాద్ రామారావుకు సన్మానపత్రాన్ని సమర్పించారు. కోరికలు, సమాధానాలు మామూలే. ఛాంబరు మీటింగ్ నుంచి స్టేడియంలో జరిగే సభకు రామారావు వెళ్ళవలసిన విషయాన్నికూడా మర్చిపోయారు. తమిళనాడు ఎం. ఎస్. వి. జేసియార్ వచ్చి ఆయన్ను పిలిచేసరికి అర్థాంతరంగా వెళ్ళిపోయారు.

ముఖ్యమంత్రి రామావచ్చాడు పోనూ పోయాడన్నట్లు జరిగిందిసభ. లోగడ వచ్చిన ముఖ్యమంత్రులు ఎన్. టి. ఆర్. కు పెద్ద తేడా మేమి కనుపించలేదు. చెన్నారెడ్డి వెంకట్రామ్‌కూడా ఛాంబర్ సభలలో పాల్గొని పెద్ద పెద్ద దండలు వేయించుకొని వెళ్లారు. సభలో ఒకమిత్రుడు ఈ విషయం చెప్తూ, ఫిలిం ఛాంబరు సన్మానం అందుకున్న ముఖ్యమంత్రులెవరూ తిరిగి రాలేదు; ఎన్. టి. ఆర్. కూడా అట్లానే కాదుగదా అన్నారు. ఇదిమూఢనమ్మకమే ననుకోండి. ఐతే చెన్నారెడ్డి, భవనం మాదిరి ఎన్. టి. ఆర్. కూడా సినీపరిశ్రమకు సుస్వాగతాలతో సరిపెట్టకుండా చాలు.

సినిమా

## త్రినాథ రావు చేతుల్లో 'ముద్దు గుమ్మ'

చల్ మోహనరంగా, రాధా మైడార్లింగ్ లాంటి సెక్సీచిత్రాలను నిర్మించి, పేరొందిన వారితో పేరుపడ్డ నిర్మాత త్రినాథరావు ఈసారి కుటుంబసమేతంగా చూడదగిన విభిన్నంగా సెంటిమెంటల్ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. ఆ చిత్రం పేరు 'ముద్దుగుమ్మ'. దీనికి నిర్మాత, దర్శకుడు కూడా ఆయనే.

నరేష్ సరసన పూర్ణిమ నాయికగా నటించే ఈ చిత్రంలో సోమసుందర్, రావుస్వామినాయుడు, వెంకట్రావ్ మాస్టారు, వీరభద్రరావ్, సుత్తివేలు, రాళ్ళపల్లి, మోహన, అంజలి అనే నర్తకి నటిస్తున్నారు.

పేరుగాక, బొంబాయిలోని కమల్ అమ్రోహి ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో నటనలో డిప్లొమా పొందిన చంద్రకిరణ్ అనే నూతన నటుణ్ణి విలన్‌గా పరిచయం చేస్తున్నారు.

జూన్ 8 తేదిన విజయా గార్డెన్స్‌లో జేసుదాసు, బాలసుబ్రహ్మణ్యం, వాణీజయరాం, పాటలను రికార్డుచేశారు. ఈపాటలు రాసింది కారదా అశోకవర్ధన్, సి. నారాయణరెడ్డి, సాలవెల్లి, దావర్రి. జులై 8 తేది

—కొంత 8 వ పేజీలో


## కన్నడంలో పోలీసు వెంకటసామి


దాసరి నారాయణరావు దర్శకత్వంలో రూపొందుతున్న 'పోలీసు వెంకటసామి' చిత్రాన్ని తారకేశ్వరి ఫిలిమ్స్ పతాకంపై కన్నడంలోకూడా "పోలీసు పాపన్న" పేరుతో నిర్మిస్తున్నారు. ఈ కన్నడ చిత్రానికి కన్నడనటుడు ద్వారకేష్ నిర్మాత.

దాసరి నారాయణరావుకు కర్నాటకలో కూడా మంచి పేరుంది. శివరంజని ప్రేమాభిషేకం చిత్రాలు బెంగుళూరులో శతదినోత్సవాలు జరుపుకున్నాయి.


National
# నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చిలైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్
ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

NL-2470

# మేము-మీరు (2 వ పేజి కొరవ)

కలమేరాపీ ద్వారా కారన్నారి వర్ణించ టిసం. ఎన్నోరకాల చిన్నచిన్న కారణాలవల్ల కడుపునొప్పి రావచ్చు. ఒక్కొకసారి చాలా ప్రమాదకరమైన కారణాంవల్లకూడా వస్తుంది. కొందరికి వెంటనే ఆపరేషన్ జరిగితేనే ప్రాణం కాపాడగలం. అయస్కాంతం ఈ అన్ని రకాల కారణాలకు పనిచేస్తుందా? అదే నిజమైతే. ఈ చికిత్సా పద్ధతిని వెలుగులోకి తెచ్చిన నాగేశ్వరరావుగారికి మానవ కల్యాణం కోసమైనా నమస్కరించాల్సి ఉంటుంది.

ఇంకొక ధర్మసందేహం: ఆధునిక వైద్యవిధానంలో విప్లవం తెస్తున్న మాగ్నెట్ చికిత్స-అన్నారు. ఆధునిక వైద్య విధానం (అంటే మోడరన్ మెడికల్ సైన్సు) అన్ని సైన్సు శాఖల లాగానే మెథడ్ ఆఫ్ సైన్సు (Meth d of Scien(e) ద్వారా రూపొందింపబడిన వైద్య శాస్త్రీయవిజ్ఞానం. అంటే ఎవరు ప్రపంచంలో ఎక్కడ ఏ మెడికల్ సైంటిస్టు ఒక అంశాన్ని శాస్త్రీయంగా రూపొందించినా, దాన్ని ప్రపంచం అంతటా వైద్యశాస్త్రజ్ఞులు పరిశీలించి రుజువు చేసిన తర్వాత అంగీకరించబడుతుంది. ఈ అయస్కాంత చికిత్సకూడా ఆ విధంగా అంగీకరించబడిందా?

ప్లేటో. అరిస్టాటిల్ వంటి పురాతన గ్రీకుతత్వవేత్తలు గొప్పవాళ్ళే. భూమి విశ్వంలో ప్రధానమైన ప్లానెట్ అని సూర్యుడు తదితరగ్రహాలు భూమిచుట్టూ తిరుగుతున్నాయని ఆ రోజుల్లో వాళ్ళు నమ్మారు; రాశారు. కానీ ఇప్పుడు?

బ్రిటన్‌లో ఇప్పటికీ ఒక సొసైటీ వుంది ఫ్లాట్ ఎర్త్ సొసైటీ (Flat Earth Society) అని దానిపేరు. అందులోని సభ్యులు (శాస్త్రజ్ఞులే) భూమి బల్లపరుపుగా ఉంది; గుండ్రంగా ఉందనటం మూర్ఖత్వం అని నమ్మి ప్రచారం చేస్తున్నారు. అయస్కాంత చికిత్స గురించి తెలిసినతర్వాత ఆ సొసైటీ గుర్తొచ్చినందుకు మన్నించండి.

నెల్లూరు -డాక్టర్ బి రాజగోపాలరెడ్డి

మెడికల్ కాలేజి పథకం (ఏప్రిల్ 29 తేది 'మాటచేత') బాగుంది. ప్రజావిరాళాలు వసూలుచేయడం మంచి ఆలోచన. లోగడ వెంకటగిరి విశ్వోదయ కళాశాల స్థాపనకూడా యిట్లాగే జరిగింది. కార్యకర్తలలో ఉత్సాహం, దీక్ష ఉంటే అది మీరన్నట్లు అసాధ్యమేమీ కాబోదు.

నిధుల ప్రోగుచేసే ప్రయత్నానికంటే ముందుగా. ప్రభుత్వ అనుమతి లభింపచేసుకోవటం ముఖ్యం. డొనేషన్ వసూలు చేయకపోతే ప్రభుత్వంఅనుమతించవచ్చు కానీ. ఒక్కొక్క దరఖాస్తుదారువద్ద రూ 500 లు రిజిష్ట్రేషన్ ఫీ వసూలు చేయడానికి ప్రభుత్వం అంగీకరిస్తుందా? సేవాగ్రామ్‌లో డాక్టర్ సుశీలానయ్యార్ నిర్వహిస్తున్న మెడికల్‌కాలేజిని ఉదాహరణగా చెప్తే అంగీకరించవచ్చునేమో; ఏమైనా ఒకరు అక్కడికివెళ్ళి, అకాలేజి ఎట్లాజరుగుతూందో తెలుసుకొనిరావడం బాగుంటుంది.

ప్రభుత్వ అనుమతి లభింపచేయడంలో మంత్రి శ్రీనివాసులురెడ్డిగారు శ్రద్ధ వహించ తీసుకోవాలి. ఆయన రాష్ట్రప్రభుత్వంలో తన పలుకుబడి వినియోగించి అనుమతి తీసుకరాగల్గితే జిల్లాకు గొప్ప ఉపకారంచేసినట్లవుతుంది. కేంద్రప్రభుత్వం నుంచి మనకు జరగవలసిన సాయం శ్రీ జనార్దనరెడ్డి పొందించాలి.

ఇది ఒక్కరివల్ల అయ్యేపని కాదు. జిల్లాలోని పెద్దలందరూ దీన్ని గురించి ఆలోచించాలి; కార్యోన్ముఖులు కావాలి. విదేశాలలోఉన్న నెల్లూరీయులకు కూడా కాలేజి సీట్లలో కోటా ఏర్పరిస్తే వారి సాయమూ లభిస్తుంది. నెల్లూరు పెద్దల సమావేశంపై మెడికల్‌కాలేజి విషయం శ్రద్ధగా, తీవ్రంగా ఆలోచించి నిర్ణయానికి రాగలరని ఆశిస్తున్నాము.

మద్రాసు —ఎ. పార్థసారథి

## సినిమా
(7 వ పేజి కొరవ)

నుంచి విశాఖపట్టణం పరిసరప్రాంతాల్లో ఒకే షెడ్యూల్లో చిత్రనిర్మాణాన్ని పూర్తి చేస్తారు.

ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే త్రినాథరావే సమకూర్చగా, సెంటిమెంటల్ డైలాగ్స్ రాయటంలో దిట్ట అయిన మద్దిపట్ల సూరి సంభాషణలు సమకూర్చారు. బి. శంకర్ సంగీతాన్ని, వి. ఎస్. ఆర్. కృష్ణారావు కెమెరా నిర్వహిస్తారు. నిర్మాత సి. వి. రమణమూర్తి.

'ఈ చిత్రానికి దర్శకత్వం వహించాలని మీరెందుకు అనుకున్నారు?' అని త్రినాథరావును అడగ్గా 'నేను సమకూర్చిన కథకు, నేనుఅనుకున్నప్రకారం చిత్రాన్ని రూపొందించాలంటే నేనే దర్శకత్వం వహించటం మంచిదని. నా గత రెండు చిత్రాల అనుభవం పాఠంచెప్పింది. పైగా మా దర్శకుడు భాస్కర్ ఇప్పుడు బిజీగాకూడా వున్నారు' అని అన్నారాయన.

# శ్రద్ధాంజలి

-ముదివర్తి కొండమాచార్యులు

'కవితావిశేష' నాహ్వాడు
భవమ్మున చెరు కోర్డుననై చనెనా
ననరసరసికుడు: కాదట
భువనము నా పెనటః ఎవర
భాగిలన్ నాగిలన్

ఏకీ: నిర్వర్తిరిష
మ్యాదముటే: రామకృష్ణసుకవి వరంయం
దేదీ: ఆయ్యో: హాతవిధీ:
లేదా: మన కాతచింత లేనేలేదా:

వాచంయమితుల్యుడు శ్రీ
మోచెర్ల కులాబ్ధిచంద్రముడు దిక్కుముగా
మోదాపంపాక వద
శ్రీ వతుడం ధతేడు
సుకవి శేఖరుడుగనా:

మాదరి సంస్తవముతో
ప్రారంభించెను మహిపి పటుకవనము: దే
కూరిచె త్రిలింగవాణికి

కూరిమితో చిన్న పెద్ద గ్రంథకరినగర్

కల మంటీరవ మధురిమ
తొలికెరి గగమెత్తి ధన్య దానపరిధికర్
వెలయించుచు వద్ధిముయు
పఠన, చదువ, పాఠ
సభల సరసతముంగున్

సరసకవి బిరుదు లందియు
మెరయగ తనవాడే
తెలుగుపుడమి నలగరన్
మతిమతి చాటుచు విక్రమ
పురమున శ్రీ సుకృతి హాన్పై
భూరి యశమ్మున్

అరిమల్క విదూరుడు గురు
కరుణాదృష్టుండు మిత్రకలార్థ సుధా
కిరణుడు మోచెర్ల కవీ
శ్వరునకు ఘటియించు
నేను శ్రద్ధాంజలిన్.

## రాష్ట్రపతి బహుమతులు

1982 జాతీయ బహుమతులను ప్రకటించారుకదా. వాటి పంపకం మేనెల 28 తేదీన న్యూఢిల్లీలో జరిగింది. రాష్ట్రపతి జైల్‌సింగ్ బహుమతుల నందచేశారు.

ఎల్. వి. ప్రసాద్‌కు ఫాల్కే అవార్డు నిచ్చారు. దానికిగాను సంలక్షపేల రూపాయం చెక్కుసహా ప్రసాద్‌కు అందచేశారు. అయితే ఆయన ఆ చెక్కును ప్రధానమంత్రి నిధికి అందచేశారు.

## ప్రశ్నలు
(7 వ పేజి కొరవ)

ఏ మల్లీశ్వరి ... కావలి

అక్కినేని నటించిన 'ప్రేమాభిషేకం' బెంగుళూరులో ఎన్నిరోజులాడింది?

—మారు రోజాలు.




* * * ఆహ్వానము * * *

# శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానము

వరిగొండ, ఇందుకూరుపేట తాలూకా, నెల్లూరుజిల్లా

10-6-83 తేది శుక్రవారము ఉ 8-30 గ. నుం 9-30 గం. లోగా

శ్రీ సర్వపరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్యులు

శ్రీ శ్రీ శ్రీ జయేంద్ర సరస్వతి

స్వామివారి అధ్వర్యమున శ్రీ అమ్మవారి సంప్రోక్షణ, కుంభాభిషేక మహోత్సవము శ్రయప్రాకముగ జరిపించబడును. 9-6-83 తేది గురువారము ఉదయం మొదలు శాస్త్రోక్తముగ హోమములు, పూజలు జరుగును భక్తులెల్లరు విచ్చేసి అమ్మవారి అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా ప్రార్థించుచున్నాము

భక్తజన విధేయుడు,

గూడూరు సుబ్బారెడ్డి.



వరిగొండ - నెల్లూరు నుండి ముత్తుకూరు రోడ్డులో 6 మైళ్ళ వున్నది.

సాయంకాలం 7 00 గంటలకు జరుగు బహిరంగ సభలో శ్రీ శ్రీ శ్రీ స్వామివారు సందేశమిచ్చెదరు. పరాసంతరం జాపన - కూచిపూడి - భరతనాట్య ప్రదర్శనలు జరుగును.


Edited, Printed & Published by N. Sree Ramamurthy, at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore. (A. P.)